Rotary Opens Opportunities

Rotary

RCHE

Newsletter from Rotary club of Hyderabad East

Sunrisers

Special Issue on **Dist3150 Antakshari Competitions- Quarter Finals – Day 1** ( 4 Sep 2020)

# రోటరీ 3150 అంతాక్షరి పోటీలు ప్రారంభం

గత రెండు వారాలుగా రోటరీ 3150 లోని సంగీత ప్రియులు, సినిమా ప్రియులు ఎదురు చూస్తున్న అంతాక్షరి పోటీలు ఈ రోజు ( శుక్రవారం, 4 సెప్టెంబర్ 2020) జూమ్ ఆన్ లైన్ వేదిక గా ఘనం గా ప్రారంభం అయ్యాయి. డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ హనుమంత రెడ్డి ఈ కార్య క్రమం లో పాటలు పాడుతూ పాల్గొనటం, పాపులర్ గాయని శ్రీమతి విజయ లక్ష్మి , పాపులర్ గాయకులు శ్రీ త్రినాథ్ రావ్ లు జడ్జిలు గా పాల్గొని పాటలు కూడా పడటం, గ్రూప్ 1 లోని 4 టీం లు, గ్రూప్ 3 లోని 4 టీం లు కూడా అత్యంత ఉత్సాహం గా పాల్గొని చివరి వరకు గేమ్ ని ఆసక్తి కరం గా మార్చటం విశేషం .











మొదటగా హైదరాబాద్ ఈస్ట్ క్లబ్ అధ్యక్షులు శ్రీ పై వి గిరి పోటీలలో పాల్గొనే క్లబ్ మెంబర్లకు , ఇతర రోటరియన్ లకు స్వాగతం పలికారు. బాపట్ల క్లబ్ సెక్రటరీ శ్రీ సుధీర్ కుమార్ పైగా అందరికి స్వగతం పలికారు. ఈ కార్యక్రం ప్రధానంగా నివహించే K J (karioke jockey ) శ్రీ అనంద్ కుమార్ గేమ్ లో వుండే రౌండ్ 1, రౌండ్ 2, రౌండ్ 3 లను వివరించారు. ఈ ప్రాజెక్ట్ చైర్మన్ , హైదరాబాద్ ఈస్ట్ మెంబెర్ అయిన శ్రీ సి వీ సుబ్బా రావు దాదాపు 300 సినిమాలలో పాటలు పడిన, దాదాపు 7000 కు పైగా సంగీత కచేరి లు చేసిన శ్రీమతి విజయ లక్ష్మి ని, అలాగే, గాయకులు, దాదాపు 1000 కి పైగా సంగీత కాయక్రమాల్లో పాల్గొన్న శ్రీ త్రినాథ రావు గార్లని ఈ రోజు జడ్జి లు గా అందరికి పరిచయం చేశారు.





సరిగ్గా 6pm కి మొదటి గ్రూప్ , 7. 45pm నుంచి 3వ గ్రూప్ లోని నాలుగు , నాలుగు రోటరీ క్లబ్ ల నుంచి ఒక్కో క్లబ్ నుంచి ముగ్గు చొప్పున ఈ పోటీలలో పాల్గొని అందరికి చక్కని వినోదం ఇచ్చారు. 'శ్రీమతి విజయ లక్ష్మి ఆనాటి " కలనైనా నీ రూపే ' , శ్రీ త్రినాథ రావు ' ఆలయాన వెలిసిన ఆ దేవుని రీతి ..ఇల్లాలే ఈ జగతికి జీవన జ్యోతి' లాంటి ఆణి ముత్యాలతో పటు ఇద్దరు కలిసి కలిసి ' అబ్బా..నీ తీయని దెబ్బ లాంటి పూర్తిస్థాయి మసాలా సాంగ్ కూడా పాడి అందరిని అలరించారు. డీజీ హనుమంత్ రెడ్డి గారు కూడా నాలుగు పాటలు పాడి అందరికి ఒక కొత్త గవర్నర్ రూపం చూపించి వినాదం కలిగించారు

K J ఆనంద్ కుమార్ తో నిర్వాహణ లో వారి అమ్మాయి చెర్రీ సహాయం చెయ్య గా , జూమ్ మీటింగ్ నిర్వహణ హైదరాబాదు ఈస్ట్ క్లబ్ నుంచి విక్రమ్ మూడే చేయగా, సీవీ సుబ్బా రావు గేమ్ లో ఇతర నిర్వహణా బాధ్యతలు నిర్వహించారు.

---



## GROUP I

Teams Participated:
A: RC of Guntur
B: RC of Secbad Icons
C: RC of Cyberabad
D: RC of Bapatla

WINNERS:
RC of Cyberabad

RUNNERS:
RC of Sec Bad Icons

ఈ గ్రూప్ లో ఆడిన నాలుగు టీంలు మూడు రౌండ్స్ లోనూ చాల ఉత్సాహం గా పాల్గొని ఆద్యంతం పోటీ ని ఆసక్తి కరం గా మార్చారు. అందరికి ధన్యవాదాలు .

ఈ ఫోటో లు అట జరిగే టైం లో తీసినవి. ఫోటో వచ్చిన వాళ్లు , ఫోటో లు రాని వాళ్ళు కూడా మమ్మల్ని అన్యధా భావించ వద్దని మనవి






## GROUP III

Teams Participated

A. RC of INKOLLU

B. RC of Chilakaluripet

C. RC of Piduguralla

D. RC of Mangalagiri

**WINNERS**

**RC of Piduguralla**

**RUNNERS**

**RC of Mangalagiri**

ఈ గ్రూప్ లో ఆడిన వాళ్ళు కూడా అన్ని వయస్సు ల వాళ్ళు ఉండి మూగ మనసులు లోని ' ముద్ద బంతి పూవులో... మూగ కాళ్ళ ఊసులో.." నుంచి బాహుబలి లోని ' ఓన్నానా ... ఓన్నానా . నచ్చావురా.. " వరకు అన్ని పాటలు పాడి వినోదం కలిగించారు. అయితే చివరి రౌండ్ లో confuse అయ్యి పాయింట్స్ సంపాదించ కుండా పోగొట్టు కున్నారు. అందరికి ధన్య వాదాలు !




We thank DG Sri Hanumath Reddy for his encouragement, for his presence and singing

---

This 3 page News Letter is produced by RCHE on the 3 hour event of 4 Sep 2020.
Stay connected for 3 more News Letters